## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

# బులెటిన్ నెం. XXXVI/23/2025

## రాష్ట్ర రైతాంగానికి

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 22.03.2025 (శనివారం) నుండి 26.03.2025 (బుధవారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 35 నుండి 40 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 18 నుండి 24 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

**హైదరాబాద్** వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు మూడు రోజులలో (21.03.2025 మధ్యహ్నం 0100 గంటల నుండి 24.03.2025 ఉదయం 0830 గంటల వరకు) అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తారు వర్షాలు కురిసే సూచనలున్నాయి మరియు చివరి రెండు రోజులలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 34 నుండి 40 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 25 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

హెచ్చరిక:

మొదటి రోజు: **రాష్ట్రంలోని కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 40-50 కి.మీ.)తో పాటు వడగళ్లతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.**

**రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.) తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.**

రెండవ రోజు: **రాష్ట్రంలోని మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 40-50 కి.మీ.)తో పాటు వడగళ్లతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.**

**రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.) తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.**

**మొదటి రోజు:** **రాష్ట్రంలోని కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.) తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.**

**నాల్గవ రోజు:** **హెచ్చరికలు లేవు**

**ఐదోవ రోజు:** **హెచ్చరికలు లేవు**

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- రాష్ట్రంలో అక్కడక్కడ వివిధ జిల్లాలలో వడగళ్ళ వర్షాలు కురిసే సూచనలున్నందున రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.
- తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నందున కోసిన పంటలను (వరి, మొక్కజొన్న, శనగ, పెసర, మినుము, జొన్న, ప్రొద్దుతిరుగుడు మరియు నువ్వులు మొదలగు పంటలు) ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి తరలించవలెను. మార్కెట్ కు తరలించిన దాన్యం తడవకుండా టార్పాలిన్ తో కప్పి వుంచవలెను.
- కోతకు సిద్దంగా ఉన్న కూరగాయ పంటలను (టమాట, వంగ, బెండ, మిర్చి మొదలగు పంటలు) కోసుకోవాలి.
- పైన తెలిపిన జిల్లాలలో వర్ష సూచనలున్నందున తాత్కాలికంగా పురుగు మందుల పిచికారి చేయడం వాయిదా వేసుకోవాలి.
- వడగళ్ళ వర్ష సూచనలున్నందున పశువులు, మేకలు మరియు గొర్రెలను సురక్షిత ప్రాంతంలో ఉంచవలెను.
- నీటి వసతి గల ప్రాంతాలలో పచ్చిమేత కొరకు పశుగ్రాస పంటలుగా జొన్న మరియు మొక్కజొన్న పంటలను వేసుకోవచ్చును. తక్కువ నీటి వసతి గల ప్రాంతాలలో పశుగ్రాస పంటలుగా సజ్జ మరియు బొబ్బర్ల పంటలను వేసుకోవచ్చును.
- నీటి కొరత ఉన్న ప్రాంతాలలో వరిలో ఆరుతడి పద్దతులలో (AWD) వరికి నీటిని అందించాలి.

### వరి

- ప్రస్తుతం నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల వలన వరిలో ఆకునల్లి మరియు కంకినల్లి ఆశించే అవకాశం ఉన్నది. నివారణకు 5 మి.లీ. డైకోఫాల్ లేదా 1 మి.లీ. స్పైరోమేసిఫెన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి (కంకివెన్ను 10 శాతం కన్న తక్కువ ఉన్నప్పుడు మందుల పిచికారి చేసుకోవాలి, కంకివెన్ను 10 శాతం కన్న ఎక్కువ పైకి వచ్చినట్లయితే మందుల పిచికారి చేసినచో దిగుబడి తగ్గుతుంది).

- వరిలో సుడిదోమ గమనించడమైనది. ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు నివారణకు, ఎసిఫేట్ + ఇమిడాక్లోప్రిడ్ @ 1.5గ్రా. మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.5 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 0.5 మీ.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మీ.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు సోకుటకు అనుకూలం. నివారణకు
  - నత్రజని ఎరువులను వేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి మరియు పొలం నుండి నీటిని తీసివేయాలి.
  - ప్లాంటోమైసిన్ 0.2గ్రా. + కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రా. లేదా అగ్రిమైసిన్ 0.4గ్రా. + కాపర్ఆక్సి క్లోరైడ్ 3గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో కాండంతొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకి 10 కిలోల చొప్పున వేసిన రైతులు పొట్ట దశలో 0.3 మి. లీ. క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. టెట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో జింక్ దాతువు లోపం ఆశించుటకు అనుకూలం. నివారణకు 2గ్రా. జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.**

మొక్కజొన్న

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు (భూమిలో ఎక్కువ తేమ) మొక్కజొన్నలో బాక్టీరియా కాండం కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 4 కి.గ్రా. బ్లీచింగ్ పౌడి (35 % క్లోరిన్ కలిగిన) మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేటట్లు పోయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు (భూమిలో ఎక్కువ తేమ) మొక్కజొన్నలో పూత అనంతరం ఎండు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1 గ్రా. కార్బండజిమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేటట్లు పోయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మొక్కజొన్నలో మేడిస్ అకుమాడు తెగులు ఆశంచుటకు అనుకూలం. నివారణకు, 2.5గ్రా. మ్యంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు
  - 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.

- ○ మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం మరియు 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవలెను .

జొన్న

- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు** జోన్నలో కత్తెర పురుగు **ఆశించుటకు అనుకూలం.** నివారణకు, 0.4 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ లేదా 0.4గ్రా. ఇమామెక్టిన్ బెంజోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

రబి కంది

- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కందిలో మారుక మచ్చల పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ తో పాటు 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కందిలో శనగపచ్చ పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.**
  - ○ **శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.**
  - ○ **శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.**
  - ○ **పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.**
  - ○ **ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 2మి.లీ. క్వినాల్ ఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

వేరుశనగ

- ప్రస్తుత పరిస్థితులలో వేరుశనగలో రసంపీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు ఇనొసైక్లోసేరం 1మి.లీ. మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వేరుశనగలో తుప్పు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 2గ్రా. క్లోరోథాలోనిల్ లేదా 2గ్రా. మ్యాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వేరుశనగలో పొగాకు లద్దె పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వేరుశనగలో టిక్కాఆకుమచ్చ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1.0 మి.లీ. టేబ్యుకోనజోల్ లేదా 2 గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

## నువ్వులు

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు నువ్వుల పంటలో బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1 గ్రా. మైక్లోబుటానిల్ లేదా 3 గ్రా. నీటిలో కరిగే గంధకము మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు నువ్వుల పంటలో రసం పీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు నువ్వుల పంటలో నానుడి కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 3 గ్రా. మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## పెసర మరియు మినుము

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పెసర మరియు మినుములో మారుకా మచ్చల పురుగు ఆశించే అవకాశం ఉన్నది. పురుగు గమనించినట్లయితే నివారణకు, 2.5 మి.లీ. క్లోర్ పైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ లేదా 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పెసర మరియు మినుములో పొగాకు లద్దె పురుగు ఆశించే అవకాశం ఉన్నది.. నివారణకు
    - పొలంనుండి గుడ్ల సముదాయాన్ని ఎరివేయాలి.
    - జల్లెడగా ఉన్న పిల్ల పురుగులతో ఉన్న ఆకులను ఏరి నాశనం చేయాలి.
    - నివారణకు 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ లేదా 1.6మి.లీ. మోనోక్రోటోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పెసర మరియు మినుము పంటలో బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 0.5 గ్రా. మైక్లోబుటానిల్ లేదా 1 గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి 10-15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పెసర మరియు మినిములో పల్లాకు తెగులు ఆశించుటకు అనుకూలం. ఒకవేళ తెగులు కొన్ని మొక్కలకు మాత్రమే సోకినట్లయితే తెగులు సోకిన మొక్కలను పొలం నుండి పీకి కాల్చి వేయవలెను.
    - ఎకరాకి 10 పసుపు రంగు జిగురు అట్టలను అమర్చి తెల్లదోమ ఉదృతిని నివారించవలెను.
    - పల్లాకు తెగులు ఉదృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. వేపనూనె, తెగులు ఉదృతి పెరిగి వ్యాప్తి చెందకుండా నివారించడానికి 0.2గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 1.5గ్రా. డైఫెన్ థైయూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

వంగ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు ఎకరానికి 10-15 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. తలలను త్రుంచి 10000 పి.పి.యమ్ వేపనూనెను 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్.

మిరప

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో ఎండుతెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా 2.5గ్రా. మాంకోజేబ్ లేదా 1మి.లీ. ప్రోపికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో జెమిని వైరస్ (ఆకుముడత) తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు
    - వ్యాధి సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి
    - పొలం లో కలుపు మొక్కలను నివారించాలి.
    - పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకు 8-10 చొప్పున అమర్చాలి.
    - నివారణకు 1.5 మి.లీ. పైరిప్రాక్సిఫెన్ లేదా 1.0 మి.లీ. పైరిప్రాక్సిఫెన్ + ఫెన్ ప్రోపాత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో మిరపలో తెల్ల నల్లి (క్రింది ముడత) తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.4గ్రా. ఎమమేక్టిన్ బెంజోఎట్ లేదా 1.5గ్రా. డైఫెన్ థయూరాన్ లేదా 1మి.లీ. స్పైరోమేసిఫెన్ లేదా 0.34మి.లీ. ఫెన్ ప్రోపాత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో కొమ్మ ఎండు మరియు కాయకుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3 గ్రా. థయోమిథాక్సాం లేదా 1 గ్రా. డైఫెన్ థయురాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో నల్ల తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2 మి.లీ. సైంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## టమాట

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు టమాటలో పొగాకు లద్దె పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1మి.లీ. నోవల్యూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు (భూమిలో అధిక తేమ శాతం) టమాటలో **ఫ్యుజేరియం ఎండు తెగులు** ఆశించుటకు అనుకూలం. **నివారణకు 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదల్ల చుట్టూ పోయాలి.**

## తీగజాతి కూరగాయలు

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు తీగజాతి కూరగాయల పంటలలో పండు ఈగ ఆశించుటకు అనుకూలం. నివారణకు 2మి.లీ. మలాథియాన్ లేదా 2మి.లీ ప్రోఫెనోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మామిడి

- మామిడి పిందె గోళీకాయ పరిమాణ దశలో ఒక తేలికపాటి తడి (20-25 రోజుల వ్యవదిలో) ఇవ్వడం ద్వారా కాయ బాగా పెరుగుతుంది.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఆలస్యంగా పూతకు వచ్చిన మామిడి తోటలలో నల్ల తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.25 గ్రా. ఫిప్రోనిల్ లేదా 1 మి.లీ. టోలిల్ ఫ్లుఅనైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- తరచుగా పండు ఈగ గమనించే మామిడి తోటలలో కాయ అభివృద్ధి దశ నుండి పక్వానికి వచ్చే దశలో పాటించవలసిన యాజమన్య పద్దతులు
  - తోటలను శుభ్రంగా ఉంచవలెను
  - పండు ఈగ సోకిన కాయలను / పండ్లను ఏరి నాశనం చేయాలి.
  - 10000 పి.పి. యం వేప నూనెను పిచికారి చేయాలి.
  - పండుఈగ ఎరలను (2 మి.లీ. మలాథియాన్ + 2 మి.లీ. మిథైల్ యూజినాల్ మందును లీటరు నీటికి కలిపి) ఒక్కొక్క ప్లాస్టిక్ కంటైనర్ లో 200మి.లీ. ఉంచి ఎకరాకి 6 చొప్పున చెట్టు కొమ్మలకు వ్రేలాడదీయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మామిడిలో బూడిద తెగులు మరియు తేనెమంచు పురుగు కారణంగా మసి తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు,
  - తోట చుట్టూ కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలి.

  - ఎకరాకి 40 పసుపు రంగు జిగురు అట్టలు అమర్చుకోవాలి.
  - పూమొగ్గ దశలో ఒకసారి ఇమిడాక్లోప్రిడ్ @ 0.3మి.లీ. + అజాడిరిక్టిన్ 1500పి.పి.యం @ 5మి.లీ. + హెక్సాకోనజోల్ @ 2మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.
- మామిడిలో పూత మరియు కాయ రాలుట నివారణకు చేయవల్సిన యాజమాన్య పద్ధతులు.
  - మోనో పొటసియం ఫోస్ఫేట్ (00-52-34)@ 5 గ్రా.+ ఫార్ములా -4 @ 2గ్రా + ప్లానోఫిక్స్ @ 0.1మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.
  - పూత అంతా ఒకేసారి వచ్చాకే నీటి తడులు ఇవ్వాలి
  - పరగా సంపర్కం జరిగేటప్పుడు పురుగు మందులు వాడకూడదు.

**కోళ్ళు**

- కోళ్ళు పొడి మరియు వేడి వాతావరణాన్ని తట్టుకొనుటకు షెడ్లల్లో ఫ్యాన్లను మరియు ఫాగర్స్ ను అమర్చి షెడ్లను వరిగడ్డితో కప్పి స్ప్రింక్లర్లను అమర్చాలి.
- కోళ్ళు ఎక్కువ మోతాదులో తినుటకు అనుగుణంగా మెత్తటిదాణాను పెట్టి త్రాగుటకు చల్లని నీటిని అందుబాటులో ఉంచాలి.

**పశువులు**

- ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్న నేపధ్యంలో పశువులు, గొర్రెలు మరియు మేకలను నీడలో ఉంచవలెను మరియు తగు విధంగా నీరు మరియు మేతను అందించినట్లయితే పశువుల్లో అధిక ఉష్ణోగ్రతల వలన కలిగే ఒత్తిడి తగ్గుతుంది.
- పొడి మరియు అధిక ఉష్ణోగ్రతల వలన పాలలో వెన్న శాతం తగ్గకుండా ఉండుటకు పాలిచ్చు ఆవులు మరియు గేదెలకు పూత దశలో ఉన్న పశుగ్రాసాలను మేతగా వేయవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

# PROFESSOR JAYASHANKAR TELANGANA AGRICULTURAL UNIVERSITY

Agro Climate Research Centre (ACRC),

Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.

Bulletin No. XXXVI/23/2025

## WEATHER BASED AGROMET ADVISORIES

## FOR TELANGANA STATE

FROM DATE: 22.03.2025 (Saturday) TO 26.03.2025 (Wednesday)

Grameen Krishi Mausam Seva (GKMS Project)

INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

Weather details of past 3 days:

During last three days, dry weather prevailed over different parts of the State. The maximum and minimum temperatures ranged between 35ºC to 40ºC and 18ºC to 24ºC respectively.

Weather forecast for the next 5 days (Based on today's forecast at 1300 hrs):

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains or thundershowers very likely to occur at isolated places over Telangana during next three days (i.e., from 1300 hrs of 21.03.2025 to 0830 hrs of 24.03.2025) and dry weather very likely to prevail over different parts of the state during later two days. The maximum and minimum temperatures are likely to range between 34ºC to 40ºC and 20ºC to 25ºC respectively.

Warning:

**Day 1:** Thunderstorm accompanied with Lightning, gusty winds (40-50 kmph) and Hailstorm very likely to occur at isolated places in Kumarambheem Asifabad, Mancherial, Jagtial, Peddapalli, Jayashankar Bhupalpally districts of Telangana.

Thunderstorm accompanied with Lightning and gusty winds (30-40 kmph) very likely to occur at isolated places in Adilabad, Nirmal, Nizamabad, Rajanna Sirsilla, Karimnagar, Sangareddy, Medak, Kamareddy, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy, Narayanpet, Jogulamba Gadwal districts of Telangana

**Day 2:** Thunderstorm accompanied with Lightning and gusty winds (40-50 kmph) and Hailstorm likely to occur at isolated places in Mancherial, Jagtial, Peddapalli, Jayashankar Bhupalpally, Warangal, Hanamkonda and Jangaon districts of Telangana.

Thunderstorm accompanied with Lightning and gusty winds (30-40 kmph) very likely to occur at isolated places in Adilabad, Kumarambheem Asifabad, Rajanna Sirsilla, Karimnagar, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Suryapet, Mahabubabad, Siddipet, Yadadri Bhuvanagiri, Rangareddy, Hyderabad, Medchal Malkajgiri, Vikarabad, Sangareddy, Mahabubnagar,

Nagarkurnool, Wanaparthy, Narayanpet, Jogulamba Gadwal districts of Telangana.

**Day 3:** Thunderstorm accompanied with Lightning and gusty winds (30-40 kmph) very likely to occur at isolated places in Kumarambheem Asifabad, Mancherial, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Mahabubabad, Warangal, Hanamkonda, Jangaon, Siddipet, Yadadri Bhuvanagiri districts of Telangana.

**Day 4:** Nil

**Day 5:** Nil

## Weather based Agromet Advisories

- In view of the hailstorm forecast, farmers are advised not to stand under the trees and don't allow the Cattle / Goats / Sheeps to take shelter under trees.
- In view of light to moderate rainfall forecast, transport the harvested produce (Rice, Maize, Bengalgram/Chickpea, Greengram, Blackgram, Jowar, Sunflower and Sesamum etc., ) to the safe places or cover with tarpaulins.
- Harvest the Vegetables (like Tomato, Brinjal, Okra, Chilli etc.,).
- In view of rainfall forecast in the above mentioned districts temporarily postpone the sprayings of pesticides.
- In view of the hailstorm forecast, allow Cattle, Sheep, Goat stay back in protected sheds only.
- Take up sowing of fodder Jowar and Fodder Maize for green fodder where ever sufficient water is available and Fodder Bajra and Fodder Cowpea in less water available areas.
- Advised to follow alternate wetting and drying (AWD) in rice under water limited areas.

**Paddy**

- Prevailing high temperatures are congenial for the incidence of Panicle Mite in rice. To control, spray Dicofol @ 5 ml or Spiromesifen @ 1 ml per liter of water (spray should be done at jest at panicle emergence stage i.e., less than 10%. If it is more than 10% the yield will be reduced).
- Prevailing weather conditions are congenial for incidence of BPH in Rice. To control spray Acephate + Imidachloprid @ 1.5 g per liter of water.
- Prevailing weather conditions are congenial for incidence of Blast disease in rice. Monitor the incidence of the disease and if noticed, spray Tricyclazole @ 0.5 g or Isoprothiolane @ 0.5 ml or Kasugamycin @ 2.5 ml per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of BLB in rice. To control,
  - If the leaf tips are started drying from top to bottom indicates the incidence of BLB.

- Advised not to apply nitrogen fertilizers temporarily and drain out the water from the fields also.
- Advised to spray Plantomycin @ 0.2 g + Copper Oxy Chloride @ 3 g or Agrimycin 0.4g + Copper Oxy Chloride 3 g per liter of water.

- Prevailing weather conditions are congenial for the incidence of Stem Borer in rice. To control, spray Chlorantriniliprole @ 0.3 ml or Tetraniliprole @ 0.5 ml per liter of water at booting stage, those who are already applied Carbofuran 3G granules @ 10 kg per acre at Tiller Initiation to Tillering stage in endemic areas.
- Prevailing weather conditions are congenial for the incidence of Zinc Deficiency in Rice. To control, spray Zinc Sulphate @ 2 g per liter of water twice at weekly interval.

**Maize**

- Prevailing weather conditions are congenial for the incidence of Bacterial Stalk Rot in Maize. To control soil drench with Bleaching powder（containing 33% chlorine） @ 4 kg per acare.
- Prevailing weather conditions are congenial for the incidence of Post Flowering Stalk Rot in Maize. To control soil drench with Carbendazim @ 1 g or Copper-Oxy-Chloride @ 3 g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Maydis Leaf Blight in Maize. To control, spray Mancozeb @ 2.5 g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Fall Army Worm in Maize. To control,
    - Spray Chlorantriniliprole @ 0.4 ml or Spinotorum @ 0.5 ml per liter of water inside the whorls.
    - Farmers are advised to apply mixture of Sunnam (Calcium) + Sand (1:9 ratio) in the whorls of maize plant at knee high stage to control the Fall Army Worm.

**Sorghum**

- Prevailing weather conditions are congenial for the incidence of Fall Army Worm in Sorghum. To control, spray Chlorantriniliprole @ 0.4 ml or Emamectin Benzoate @ 0.4g per liter of water.

**Rabi Redgram**

- Prevailing weather conditions are congenial for the incidence of Incidence of Maruca in Redgram. To control, Spray Chlorpyriphos @ 2.5 ml or Novaluron @ 0.75 ml along with Dichlorvos @ 1.0 ml per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Helicoverpa in Redgram. To control Helicoverpa in Redgram, adopt the following measures
    - Arrange 10-15 bird perches per acre to facilitate picking up of larvae
    - Arrange 4 pheromone traps per acre to monitor the pest
    - Spray 5 % NSKE to kill the eggs and early instar larvae

- At initial stages advised to spray Acephate @ 1.5 g or Quinalphos @ 2 ml per liter of water.

**Groundnut**

- Prevailing weather conditions are congenial for incidence of sucking pests in groundnut. To control, spray Isocycloseram @ 1 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for incidence of Incidence of Rust in Groundnut. To control, spray Chlorothalonil @ 2 g or Mancozeb @ 2g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Spodoptera in groundnut. To control, spray Chlorantriniliprole @ 0.3 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Tikka Leafspot in groundnut. To control, spray Tebuconazole @ 1.0 ml or Chlorothalonil @ 2.0 g per liter of water.

**Sesamum**

- Prevailing weather conditions are congenial for the incidence of Powdery Mildew in Sesamum. To control, spray Myclobutanil @ 1g or Wettable Sulphur @ 3 g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Sucking Pest in Sesamum. To control, spray Acephate @ 1 g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Seedling Blight / Damping Off in Sesamum. To control, spray Mancozeb @ 3 g per liter of water

**Greengram and Blackgram**

- Prevailing weather conditions are congenial for the incidence of Maruca. If noticed, to control spray Chlorpyriphos @ 2.5 ml or Novaluron @ 0.75 ml along with Dichlorvos @ 1.0 ml per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Spodoptera in Greengram and Blackgram. To control adopt the following measures
  - Collect and destroy the egg masses
  - Collect larvae along with the leaves and destroy
  - Spray Chlorpyriphos @ 2.5 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Powdery Mildew in Greengram and Blackgram. To control, spray Myclobutanil @ 0.5g or Carbendazim @ 1 g per liter of water twice at 10-15 days interval.
- Prevailing weather conditions are congenial for the incidence of Yellow Vein Mosaic Virus in Greengram and Blackgram. If few plants affected then advised to up root the affected plants.
  - Install 10 yellow sticky traps per acre.
  - Initially advised to spray Neem oil @ 5ml per liter of water.
  - To control further spread advised to spray Acetamiprid @ 0.2 g or Diafenthiuron @ 1.5 g per litre of water to control the insect vector.

## Brinjal

- Prevailing weather conditions are congenial for the incidence of shoot and fruit borer. To control, install 08-10 pheromone traps per acre followed by spraying of Neem Oil 10000 PPM @ 3 ml per liter of water as prevent measure. Pinching of shoot tips is also advised. If incidence is more spray Flubendiamide @ 0.25 ml or Emamectin Benzoate @ 0.4 g.

## Chillies

- Prevailing weather conditions are congenial for the incidence of wilt in chillies. To control spray Copper-Oxy-Chloride @ 3 g @ Mancozeb @ 2.5 g or Propiconazole @ 1 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Gemini virus in chillies. To control
    - Advised to uproot the affected plants.
    - Advised to remove the weeds in and around the fields.
    - Arrange yellow sticky traps 8-10 per acre.
    - Advised to spray Pyriproxyfen @ 1.5 ml or Pyriproxyfen + Fenpropathrin @ 1.0 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Mites (downward curling) is noticed in chillies. To control, spray Emamectin Benzoate @ 0.4g or Diafenthiuron @ 1.5 g Spiromesifen @ 1 ml or Fenpropathrin @ 0.34 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Dieback and Fruit Rot in Chillies. To control spray Copper-Oxy-Chloride @ 3 g or Mancozeb @ 2.5g or Propiconazole @ 1 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Thrips in Chillies. To control, spray Acephate @ 1.5g or Fipronil @ 2 ml or Thiamethoxam @ 0.3g or Diafenthiuron @ 1 g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Black Flower Thrips in Chillies. To control, spray Cyantraniliprole @ 2ml per liter of water.

## Tomato

- Prevailing weather conditions are congenial for the incidence of Spodoptera in Tomato. To control, spray Novaluron @ 1 ml per liter of water.
- Prevailing weather conditions (higher soil moisture conditions) are congenial for the incidence of Fusarium Wilt in Tomato. To control, soil drench with Copper-Oxy-Chloride @ 3 g per liter of water.

## Cucurbits

- Prevailing weather conditions are congenial for the incidence of Fruit Fly in Cucurbits. To control, spray Malathion @ 2ml or Profenophos @ 2ml per liter of water.

## Mango

- Advise to give light irrigation (20-25 days) to the orchards with marble size fruits to increase the fruit size.
- Prevailing weather conditions are congenial for the incidence of Black Thrips in late flowering Mango orchards. To control, spray Fipronil @ 0.25 g or Tolylfluanid @ 1ml per liter of water.
- Adopt following management practices to control fruit fly (frequently) in mango orchards at fruit development stage to ripening stage.
  - Maintain clean orchards.
  - Collect and destroy the affected fruits.
  - Spray 10000 PPM Neem based oil.
  - Arrange 6 fruit fly traps per acre (Malathion 2 ml + Methyl Eugenol 2 ml per liter of water) 200 ml in each plastic container and nailed to the tree branches.
- Prevailing weather conditions are congenial for the incidence Sooty Mould due to Hoppers and Powdery Mildew in Mango. To control,
  - Remove the weeds and keep the orchards clean
  - Install 40 yellower sticky traps per acre
  - Spray Imidachloprid @ 0.3 ml + Azadirachtin 1500 PPM @ 5ml + Hexaconazole @ 2 ml per liter of water at flowering stage.
- Management practice to retain flower and fruit in Mango.
  - Spray Mono Potassium Phosphate (00-52-34) @ 5 g + Formula - 4 @ 2 g + Planofix @ 0.1 ml per liter of water.
  - Irrigate the orchard until synchronous flowering.
  - Avoid pesticide spray during pollination.

## Poultry

- Protect the poultry birds by arranging fans and foggers in sheds, cover the sheds with paddy straw and arrange sprinklers.
- Feed poultry birds with wet mash to increase the feed intake and provide cool water for drinking.

## Cattle

- In view of high maximum temperature forecast, keep the Animals, Sheep and Goat under shade and feed the animal with proper nutrition and water reduce the heat stress on animal.
- Feed the livestock with green fodder to increase the fat content in the milk during the high maximum temperature.

Principal Scientist (Agro) & Head